# సంభవంతి దినే దినే

---

త్రన కోపమే తన శత్రువు అన్నాడు. వేమన. చప్పాం వేమన కాదు సుమతీ శతకం చెప్పినాయన అన్నాడ్ట తన శాంతమే తనకు రక్ష అని మరొకడెవడో రపీమని అనేశాడు. శాంతమూ లేక సౌఖ్యమూ లేదూ సారస దళనయనా అన్నాడు త్యాగరాజు. రామదాసు అలాగన్లేదు. "ఎవడబ్బా సొమ్మని కులుకుచూ తిరిగేవు రామచంద్రా" అన్నాడు. గాంధీగారు "క్విట్ ఇండియా" అహింసా సింహంలా గర్జించారు. 1942 ఆగష్టులో కొత్త కాంగ్రెస్ వాడు "క్విట్ పావర్టీ" అని పిల్లిలా అరిచేరు అశ్వత్థామ హతః కుంజరా అన్నట్లు సరే మర్వాసమహాముని కోపం జగత్ప్రసిద్ధం కదా? మునుల కోపాలన్నీ శాపాలుగా బయటపడేవి. ఆ ఒక్కొక్క శాపాని ఒక్కొక్క కథ అల్లీ బిల్లీ అమ్మాయిలా అల్లుకుని పోయేది. రాజాజీకి కోపం వచ్చినప్పుడల్లా ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని స్వరాజ్యం రాసేసుంటారు. నిజలింగప్పగారికి కోపం వచ్చినప్పుడల్లా సభ్యత్వాలు రద్దు చేస్తూ వుంటారు. ఇందిరమ్మకు కోపం వచ్చినప్పుడల్లా నేషనలైజేషన్స్ పర్సుల్ని వూడలాక్కోవటమ్స్ లాటివి చేస్తూ ఉంటారు. ఇంకా కోపం తీరని మంత్రులు అధికారులు టూర్లు సేచిస్తూ వుంటారు, సినిమా వారికి కోపం వచ్చినప్పుడు ఒక వినిమాను పదిసిన్మాలుగా తీసి పారేస్తూంటారు. సెన్సారు బోర్డుకి కోపం వచ్చినప్పుడల్లా లంగా డాన్సు

ల్ని కట్ కట్ అంటారు. పేదవాని కోపం పెదవికి చేటన్నట్లు పదవిలో వున్న వాడి కోపం పదవికి చేటు. స్టూడెంట్లకు కోపంవస్తే సమ్మె చేస్తారు ఇల్లాళ్లకు కోపం వస్తే గిన్నె బోర్లించేసి పొయ్యిలో నీళ్లు పోసి ఎంచక్కా సీరియల్ నవల్స్ చదువుకుంటూ మొగుడ్ని చిల్డ్రెన్స్‌కి ఎండ గట్టేస్తారు. అతగాడు అనగా మగ పురుషునికి కోపం వచ్చినప్పుడల్లా బీరు బారు మంటూ బారుకెళ్లి గిరుగ్యార్ మనే పిల్లలకు "హా నాథా ననుబాసి పోతివా" అని బాసిపోయే భార్యకు దురన్యాయం చేస్తాడు. ద్రౌపతికి కోపం వచ్చి నిండు సభలో జరిసిన నిండు అవమానానికి జుట్టుముడి వేయనని సపథం పట్టగా భీమసేనుడు రక్త హస్తాలతో ఆమె కొప్పు ముడి వేసే వరకూ జరిగిన కథ మన కందరకూ తెలుసు. రాముడంతటివాడిని కూడా సముద్రుడు ఖాతరు చేయలేదు. బాణం తీయగానే హడిలిపోయి త్రోవయిచ్చాడు శివుడు కూడా కోపం వచ్చినపుడు తెరవటానికి మూడో కన్ను రడీగా వుంచుకున్నాడు. దేవతలందరకూ అంతో యింతో కోపం వుంది. పెద్ద దేవుళ్లు చిల్లర దేవుళ్లను మనిషిపై పుట్టమని శపిస్తూ వచ్చారు.

ఇహ మన లేడిస్లో వరసల వారగా కోపం హెచ్చుతూ తగ్గుతూ వుంటుంది. కోడలికి అత్తను చూస్తూ కోపం? అత్తకు కోడల్ని చూస్తే కోపం, ఆడబడుచు కోపం సరేసరి తండ్రికి కొడుకు మీదా, కొడుక్కి తల్లి తండ్రుల మీదా. అల్లుడికి మావమీదా, మావకి షావుకారి మీదా కోపం తప్పని సరి. జటకా వాడికి గుర్రం మీద కోపం. గుర్రానికి ఎంతకూ తరగని రోడ్డుమీద కోపం. గుమ్మలో స్తంభానికి కట్టి పడసే కుక్కకు లేటు మీల్సయినా ఎవరైనా పలకరించినా భొయ్యిమంటుంది. ఈ లోకం కోపం లేని దెవరికి? కోపం లేనివారు భూత కాలంలోకాని, వర్తమానంలోకాని పోనీ భవిష్యత్తులోకానివున్నారా? వుంటారా? ఉండగలరా? నహి నహీ అదే చెప్పాల్సి వస్తుంది. తొట్లో పాపాయి కూడా పాలు సరిగా తిత్తిలోంచి రాకపోతే కోపంగా మొహం చిట్లించి అందంగా ఏడ్చేస్తుంది. లాగూ బొత్తములు పెట్టుకోలేక కుర్ర కుంక ఏడుస్తాడు. కోపాంత ముందు పర్యవసానంగా దుఃఖం కలుగుతుంది.

కోపం కలిగాక కోప కారణాన్ని తల్చుకుని నవ్వే వారివరైనా వున్నారా? ఎందుకుండరు?

ఫరెగ్జాంపుల్, మా వారే—పిచ్చికోపం తెచ్చుకుని పెడ బొబ్బలు పెట్టి జుట్టు పీక్కు—ని ఆ కాస్తా దిగిపోకుండానే నవ్వేస్తారు. కోపానికి ఏడుపు ముందు రావలిసుంటే నవ్వు బి ఫోర్ టైమ్‌గా వచ్చేస్తుంది. ఆల స్యంగా నవ్వడం కంటె ముందుగా కొపం తెచ్చుకుని ఆ తర్వాత తగ్గడం ఎంతో అందగా వుంటుంది.




కళాకారులకు, రచయితలకు, మేధావులకు రాజకీయ నాయకులకు, అధికారులకు కోపం వుంటుంది. వుండాలి. కల్టెరుగారికి కోపం వస్తుంది. డాక్టరుగారికి కోపం వస్తుంది- హీరోకి కోపం వస్తుంది. హీరోయిన్‌కి కోపం వస్తుంది. దుర్భలుడుకి కోపం వస్తుంది. దురాంహకారికీ కోపం వస్తుంది. అజ్ఞానానికి కోపం వస్తుంది. సుహా జ్ఞానలకూకోపం వస్తుంది.

ఈ కోపాల వలన లాభాలేమన్నా వున్నాయా? రిత్విక్ ఘాటక్ అనే బెంగాలీ ఫిల్మ్ దర్శకుడు కోపం నా ఆర్ట్ ఫారం అన్నాడు.

కోప కారణాలున్నంత వరకూ కోపం తెచ్చుకోక పోవడం మగ తనం సారీ ఆడతనంకూడా కాదుకాదు. చాలా మంది కవులు కోప కవులే రచయితలూ అంతే కోపం తగ్గి పోయాక అంతా మామ్మూలు మను ష్యులే. మామూలు మనుష్యులు మహానుభావులు కాజాలరు కోపం లేకుంటే సంఘాన్ని ప్రేమించి లాలించి ముద్దుచేసి దాన్నెవరూ బాగుచేయలేడు. దానికి కోపంతెప్పించి దాన్నిచూసి నవ్వితే నవ్వగలిగితే అందులోంచి నానా రకాల బాణాసంచా వస్తుంది. సంఘానికి కోపం తెప్పించటం ప్రమాద మం టరా?కానీయండి. కోపం వస్తేగొడ్డు కూడా కొమ్ములు విసిరేస్తుంది, మనిషి ఏం తీసిపోయాడా? రాముడు కూడా రావణుడ్ని సంహరించాకే రామరాజ్యం స్థాపించాడు. అశోకుడు కూడా కళింగ యుద్ధంలో మూకల్ని తెగటార్చాకే శాంతి పతాకానెత్తాడు. కోపం తీరాక వెలిసే చిరునవ్వులాటిది. శాంతి.

అయితే మా యింట్లో పచారీ సరుకులవాడితో కళింగ యుద్ధం, పాలవాడితో రామ రావణ యుద్ధం, ఇంటివారితో అహింసాయుత శాంతి యుత ప్రేమ పోరాటం, రజక స్త్రీలో వస్త్రాపహరణాలకు సంబంధించిన వాగ్రూసమైన కలహం. శ్రీవారితో నిత్య సత్యాగ్రహాలు తప్పని సరిగా సంభవంతి దినే దినే! కోపమేల రాధా దయజూడవేల నాపై అన్నాడు. శ్రీ కృష్ణుడు కోసనగిరి సరిహద్దులు ముట్టకుమని మనం మంచం చుట్టూ దోమతెర దించేసుకున ముసుగెట్టి పడుకుంటే వయసూ సొగసూ అంతా "తెల్లారిపోద్ది" అంటారు కొందరు. ఆ మాటా నిజమే. దేవుళ్ళకు కోపా లొచ్చినవుడు భక్తుళ్ళను నానా ట్రబుల్సు పెట్టి నానా యాగీ చేస్తారు. చెయ్యకపోతే దేవుడికి ఏం ఫవర్సున్నాయో ఎట్లా తెలుసుద్ది చైతన్య వంతమయిన జాతి తన కోపాన్ని కోపకారణాల మీద ప్రసరిస్తుంది. శాంతమూ లేక సౌఖ్యమూ లేదూ అన్నాడు గురూగారు. ఇప్పుడు శాంతంగా వుంటున్నాము కామా? మనకేమీ సౌఖ్యాలు ఏడిశాయి చెప్పండి. ఈ భూమిపై సూది మోపినంత నేల కూడా రక్తం చిందకుండా ఎవరికీ ఎప్పుడూ దక్కలేదు అహింసాయుత శాంతియుత ప్రేమ పోరాటాలు

పడగ్గదుల్లో కూడాలేవు. అక్కడా బై ది బై రక్కుకుంటారు. గిల్లుకుంటారు అఫ్‌కోర్స్....శోషల్ జస్టిస్ వుండాలండీ! అమ్మ-పని ముండవెగేసింది. గంపెడు అంట్లున్నాయ్ చచ్చారాం దేవుడా చెరోగిన్నె తోముకుందాం వస్తారా రారూ? పోనీ మీరు చింతపండంటించండి నేను పొయ్యి బూడిత్తో కొబ్బరి పీసెట్టి బరబరా బరికేస్తాను. వినపడ్డం లేదా. చెవుడా? మరో ప్రపంచం పిలిచిందా-పిలుస్తుంది. పిలుస్తుంది సెల్ఫ్ హెల్ఫ్ యీజ్ ది బెస్ట్ హెల్పన్నాడు. ఇంగ్లీషు వాడు.ఇదిమరో ప్రపంచం కాదా! ఆల్‌రైట్-గో గో గో యట్వాన్స్ మై బోయ్ చింతపండు పట్టించటం కూడా రాని మహా పురుషులున్నా రండీ యీ లోకంలో-అందులో మన కంట్రీలో మన యింట్లో ....చెప్పండి. సోషలిజం ఎలా వస్తుంది? మనలో వున్న సోషలిజాన్ని బయటకు తరమకుండా వుంటే మంచిదేమో! ఏవో కూశానుగాని యీ మాటెవరి బోధపడి చావదు. ఈ బాత్రూంలో బల్బు కూడా సరిగా వెలిగి చావదని గత సంచికలో చెప్పానను కుంటాను. ఇప్పుడిగెన్నెల్ని బాల్చీ అనుకుని బాల్చీని గిన్నెలను కుని తన్నేస్తే నా గత ఏం కాను?